డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పోటాపోటీగా క్షీరాభిషేకం



ఇందిరానగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి తదితరులు



ఇందిరానగర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, సురేష్ కుమార్

ముషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోటాపోటీగా క్షీరాభిషేకం నిర్వహించారు. ఒకేచోట ఒకే విగ్రహానికి రెండు పార్టీల నేతలు క్షీరాభిషేకం చేయడంతో వివాదంగా మారింది. అంబేడ్కర్‌ను పార్లమెంటులో బీజేపీ అగ్రనాయకులు అవమానించారని ఆరోపిస్తూ అంబేడ్కర్ విగ్రహాన్ని కాంగ్రెస్ నేతలు శుద్ధిచేశారు. దీంతో బీజేపీ నేతలు కాంగ్రెస్ నేతలే అంబేడ్కర్‌ను మోసం చేశారని ఆరోపిస్తూ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్ ఇందిరానగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి దళిత మోర్చా నగర అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్రమోదీ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయన జన్మించిన స్థలాన్ని, చదువుకున్న కేంద్రాన్ని రూ.900 కోట్లతో అభివృద్ధి పరచాలని ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. దళితులను బీజేపీ హక్కున చేర్చుకుని దళిత సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి అంబేడ్కర్‌ను అవమానిస్తూ వచ్చారని ఆరోపించారు. ఆయన పార్లమెంటు అభ్యర్థిగా నిలబడితే కాంగ్రెస్ నేతలే ఆయనను ఓడించారని పేర్కొన్నారు. అందువల్లే దేశవ్యాప్తంగా అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్, బీజేపీ రాష్ట్ర నాయకులు నందగిరి నర్సింహ, సీకే శంకర్‌రావు, కన్వీనర్ రమేష్‌రాం, జాయింట్ కన్వీనర్ మహేష్‌కుమార్, నాయకులు కృష్ణ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

బీజేపీ నేతల తీరు సిగ్గుచేటు

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను పార్లమెంటులో అవమానించిన బీజేపీ నాయకులే ఆయన విగ్రహాలకు క్షీరాభిషేకం చేయడం సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.అరవింద్ కుమార్ యాదవ్ విమర్శించారు. ఆదివారం భోలక్‌పూర్‌లోని ఇందిరానగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షుడు మేడి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని శుద్ధిచేసి, క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అరవింద్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ... అంబేడ్కర్ ఆశయాలకు అనుకూలంగా ఆయన ఇచ్చిన స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. అంబేడ్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించి, దాన్ని కప్పిపుచ్చుకునేందుకు దేశవ్యాప్తంగా అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేస్తూ బీజేపీ కపటప్రేమను వెల్లడిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి.వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, ఆర్ కల్పనయాదవ్, భోలక్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జఫీర్ ఉద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు పరమేష్, మారిశెట్టి నర్సింగ్‌రావు, నరేందర్ బాబు, భాస్కర్, పాశం అనిల్ కుమార్ యాదవ్, సంగపాక వెంకట్, అరుణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నేతల భారీ ర్యాలీ

ముషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బీఆర్ఎస్ బహిరంగ సభకు పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... రజతోత్సవ బహిరంగ సభకు ప్రతి డివిజన్ నుంచి 500లకు పైగా పార్టీ నాయియకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా భోలక్‌పూర్ దేవీ చౌక్ నుంచి భారీ బ్యానర్‌తో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, పార్టీ సీనియర్ నాయకుడు బింగి నవీన్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, రాష్ట్ర నాయకుడు రహీం, షరీఫ్, నాయకులు శంకర్‌గౌడ్, మున్వర్‌చాంద్, ఆనంద్, చాంద్‌పాషా, ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ డివిజన్‌లో...

బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు కొండా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ముషీరాబాద్‌లోని అయిషా ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవం సన్నాహక సమావేశం నిర్వహించారు.



దేవీ చౌక్ వద్ద నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గోపాల్, యువ నాయకుడు జైసింహ, శ్రీనివాస్ రావు తదితరులు

ముఖ్యఅతిథిగా హాజరైన ముఠా జైసింహ మాట్లాడుతూ... బహిరంగ సభకు పెద్దఎత్తున పార్టీ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, డివిజన్ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్ గుప్తా, బీఆర్ఎస్ వాణిజ్యసెల్ అధ్యక్ష, కార్యదర్శులు టెంట్ హౌస్ శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు పి.శ్రీధర్‌చారి, నందికంటి గోపాల్‌రావు, బీఎం శ్రీనివాస్, శోభ పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహ రుద్రహోమం, పూర్ణాహుతి

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని అంజనేయస్వామి ఆలయం పునర్‌నిర్మాణ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రుద్రహోమం, పూర్ణాహుతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాపిత దేవతాహోమం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ అధికసంఖ్యలో పాల్గొన్న భక్తుల జయజయధ్వానాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో హనుమత్ విజయ ఉత్సవాలు

ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి ఆలయం ఆవరణలో ఉన్న హనుమాన్ మందిరంలో హనుమత్ విజయ ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. అభిషేకాలు, మన్యుసూక్తహోమం కార్యక్రమాలు ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముర్రిశెట్టి నర్సింగ్‌రావు, ఈవో లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

అన్నిదానాల్లో అన్నదానం గొప్ప

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అన్నిదానాల్లో కన్నా అన్నదానం గొప్పదని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్ అన్నారు. తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో గజానంద్ భక్తసమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, ఆనంద్‌రావు, నవీన్‌కుమార్, రత్నసాయిచంద్, సత్తిరెడ్డి, దామోదర్, శ్రీకాంత్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం దీక్షతో పనిచేయాలి :ఎమ్మెల్యే

చిక్కడపల్లి, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమం కోసం బీఆర్ఎస్ నాయకులు దీక్షతో పనిచేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ మాజీ ప్రధానకార్యదర్శి పాశం రవిని ఆదివారం ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ పాశం రవి పది సంవత్సరాలుగా గాంధీనగర్ డివిజన్‌లో ప్రజా సంక్షేమపథకాలు అర్హులకు అందించడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకులు ముఠా జైసింహ, బీఎన్ శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ పార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముడారపు రాకేష్, పోతుల శ్రీకాంత్, ఈకుల శ్రీనివాస్, బత్తుల కిరణ్, పున్న సత్యనారాయణ, ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో శిక్షణ ఇప్పించాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు చదువుతోపాటు వారి ఎదుగుదలకు దోహదపడే క్రీడల్లో కూడా శిక్షణ ఇప్పించి వారికి ఉజ్వల భవిష్యత్‌ను అందించాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గాంధీనగర్ డివిజన్‌లోని ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గోల్డెన్ డ్రాగన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ కిక్ శిక్షణలో ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు గ్రేడింగ్ బెల్ట్‌లను, ప్రశంసాపత్రాలను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, సీనియర్ నేతలు శ్రీకాంత్, ఆనంద్‌రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'రచనలు మంచిమార్గంలో నడిపిస్తాయి'

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రచనలు సమాజాన్ని మంచిమార్గంలో నడిపిస్తాయని ట్రాఫిక్ పోలీస్ విభాగం అదనపు డీసీపీ తేజావత్ రామ్‌దాస్ అన్నారు. రామదాసు సాహితీ కళా సేవాసంస్థ ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం త్యాగరాయగానసభలో జరిగింది. సంస్థ అధ్యక్షుడు దూత రామకోటేశ్వరరావు రచించిన నాన్న బ్రో అనే కథానికా రచన పుస్తకాన్ని తేజావత్ రామ్‌దాస్‌తోపాటు కవులు రామకృష్ణచంద్రమౌళి, రాజగోపాల్, గంటా మనోహర్‌రెడ్డి, రాధా కుసుమలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 69 మంది వివిధ రంగాల ప్రముఖులు, వర్ధమానులకు ప్రతిష్ఠాత్మక బిరుదులు, అవార్డులు బహూకరించారు. బీమా శ్రీనివాసరావు, రవీంద్రబాబు, మోటూరినారాయణరావు, చంద్రశేఖరరావు, సత్యనారాయణ, శివమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలుత కవి సమ్మేళనం జరిగింది.

అలరించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదివారం త్యాగరాయగాన సభలో ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు, హిందీ హిట్స్ సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖగాయని ఆమని సంస్థ అధ్యక్షుడు కుసుమ బోగరాజును సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. జంటనగరాల్లో ఎందరో ప్రముఖ గాయనీగాయకులతోపాటు వర్ధమానులు కూడా సినీ గీతాలను మధురంగా ఆలపిస్తూ రాణిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో గాయనీగాయకులు సుభాష్, రాజన్, రాజ్‌కుమార్, సుదర్శన్, శిరీష, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రీయ నృత్య కార్యక్రమాలు కూడా జరిగాయి.

ప్రజలను చైతన్యపరిచేదే కవిత్వం

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల నాలుకలపై నిలిచి చైతన్యపరిచేదే కవిత్వం అని ఇది నేటి అవసరమని ఏపీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, సాంస్కృతిక కళా సారథి(సింగపూర్), వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉగాది సాహిత్య సమ్మేళనం ఆదివారం త్యాగరాయ గానసభలో భాషా పండుగగా జరిగింది. దేశవిదేశాల నుంచి పాల్గొన్న కవిసమ్మేళనాన్ని బుద్ధప్రసాద్ ప్రారంభిస్తూ భాషాసాహిత్యంపై ఆలోచనాత్మక ప్రసంగం చేశారు. ప్రముఖ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ సరైన నాయకుడు లేకుంటే భాషా సాంస్కృతిక సంపదకు కాలం చెల్లిపోతుందన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య నిత్యానందరావు పాల్గొని ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు వంశీ జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రముఖ పండితుడు సలాక రఘునాథశర్మకు బహూకరించారు. వేదికపై 30నూతన గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. వంశీ రామరాజు పర్యవేక్షణలో రాధిక మంగిపూడి వ్యాఖ్యానం చేశారు. సత్యమూర్తి(సింగపూర్), జననీకృష్ణ(అమెరికా) డా.సుధ, సుంకరపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

రచనలు ప్రతిఒక్కరినీ ఆలోచింప చేయాలి: వక్తలు

రాంనగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింప చేసే విధంగా ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రచయిత ప్రమోద్ ఆవంచ రచించిన మేలిమి చింత పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి వీక్షణం సంపాదకులు వేణుగోపాల్, ప్రముఖ రచయిత సుంకిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమోద్ రచించిన మేలిమి చింత పుస్తకం అందరినీ ఆలోచింప చేసే విధంగా ఉందన్నారు. అతని రచనలు మనసును కరిగించేలా ఉంటాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి యాకూబ్, గులాబీల మల్లారెడ్డి, డాక్టర్ రూప్‌కుమార్ డబ్బీకార్, కందుకూరి అంజయ్య, చల్లా రామఫణి, వేదాంత సూరి, మనోహర్‌రావు కాసుల ప్రతాపరెడ్డి, జాజోజు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కింద పడి వ్యక్తి మృతి

బర్కత్‌పుర, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో 40 ఏళ్ల వయసుగల గుర్తుతెలియని వ్యక్తి కిందపడిపోవడంతో తలకు గాయాలయ్యి చనిపోయాడు. కాచిగూడ పీఎస్ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... కాచిగూడ స్టేషన్ రోడ్‌లోని మహారాష్ట్ర బ్యాంక్‌కు ఎదురుగా ఫుట్‌పాత్‌పై నుంచి గుర్తు తెలియని వ్యక్తి కిందపడిపోయాడు. మద్యం మత్తులో ఉండడంతో తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్‌ఎస్సై తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని చిక్కడపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీక్రాస్‌రోడ్స్ సినిమా థియేటర్లు, హోటళ్ల వద్ద భిక్షాటన చేసే వ్యక్తి మెట్రోస్టేషన్ వద్ద అపస్మారకస్థితిలో పడి ఉన్నట్లు సమాచారం అందింది. పోలీసులు అక్కడకు చేరుకుని 108 సిబ్బందిని రప్పించారు. వారు వచ్చి, పరిశీలించి ఆ వ్యక్తి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఎస్‌ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి'

కవాడిగూడ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను నోట్లపై ముద్రించాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు గందం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. కరెన్సీపై అంబేడ్కర్ ఫొటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్‌మాదిగ, సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బండి అజయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.శ్రీకాంత్, ప్రచారకార్యదర్శి జైపాల్, నాయకులు నాగేష్, శేషన్, జనార్దన్, రాజు మాదిగ హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని, ఇందుకోసం తెలంగాణలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వారు కోరారు.



సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులను సత్కరిస్తున్న నిర్వాహకులు

వైభవంగా షిరిడీ సాయిలక్ష్మి మహాయజ్ఞం

కవాడిగూడ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ స్టేడియంలో షిరిడీ సాయిలక్ష్మి మహాయజ్ఞం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ మహాయజ్ఞం 26 సంవత్సరాలుగా షిరిడీలో నిర్వహించామని, ఈ ఏడాది మొదటిసారి నగరంలో నిర్వహించినట్లు మేనేజింగ్ ట్రస్టీ లక్ష్మీబాయి షిండే మునిమనువడు అరుణ్‌షిండే గైక్వాడ్ పాటిల్ తెలిపారు. అనంతరం వివిధ సాయి మందిరాల నుంచి వచ్చిన పెద్దలను ఆయన సత్కరించారు. ఈ వేడకకు మాజీ మంత్రి గీతారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శైలజాషిండే, గైక్వాడ్ పాటిల్ దంపతులు, వివిధ ఆలయ కమిటీ సభ్యులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలి

తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జాక్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు

రాంనగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్ దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్ దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిమాండ్ల సాధన కోసం ఈనెల 19న నిర్వహించ తలపెట్టిన మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోల్ల శివయ్య, సలహాదారులు సుదర్శన్‌బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శివయ్య ఆర్య, సీపీఎం నాయకులు వెంకట్‌రాములు, పద్మ, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాలకు 'స్థానిక' వాటా కల్పించాలి

రాంనగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యం కల్పించాలని బేడబుడగ జంగాల వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మణ్యం, జాతీయ అధ్యక్షుడు కోడిగుంట నర్సింహులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బేడ బుడగ జంగాల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కడమంచి సహదేవుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం ప్రధానకార్యదర్శి కల్లెం శ్రీనివాస్, రాజు, రాంబాబు, బాలరాజు. వెంకటస్వామి, రమేష్, శ్రీనివాస్, గోవింద్, తిరుపతి తదితులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రాంనగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మహనీయుల ఆశయాలసాధన దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సూచించారు. గొప్ప వ్యక్తుల త్యాగాలను మరవవద్దని చెప్పారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బంధు సొసైటీ హైదరాబాద్ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి ఆధ్వర్యంలో కాన్షీరాం, బాబు జగ్జీవన్‌రాం, జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఉత్సవాలు జరిగాయి. అదేవిధంగా గుండె చప్పుడు కనకయ్య రచించిన మూడు గ్రంథల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ, మహనీయులు చేసిన సేవలను నేటి తరం మరువ వద్దని సూచించారు. సీడబ్ల్యూసీ కార్యదర్శి సంపత్‌కమార్ మాట్లాడుతూ, మహనీయుల ఆశయాల సాధనకు కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం, ప్రొఫెసర్లు సదానియోల్, ముత్తయ్య, సొసైటీ నాయకులు నర్సింగరావు, కనకయ్య, గండికృష్ణ, రవీందర్, హంసరాజు, సత్యనారాయణ, నర్సింహ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, వీరస్వామి తదితరులు



ముషీరాబాద్ వైఎస్ఆర్ పార్కు వీధిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, కంచి ముదిరాజ్

అంబేడ్కర్ విగ్రహాలకు బీజేపీ నేతల క్షీరాభిషేకం

ముషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కంచిముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ అధిష్ఠానం పిలుపుమేరకు వైఎస్ఆర్ పార్కు వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆదివారం శుద్ధి చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ మాట్లాడుతూ... అంబేడ్కర్ ఆశయాలు, సిద్ధంతాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఎం.నవీన్‌గౌడ్, నగర గిరిజన మోర్చా అధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు వేణు, వెంకటేష్, స్వామిరావు, వెంకటేశ్వర్‌రావు, మంగమ్మ తదితరులు

రంగానగర్‌లో...

బీజేపీ రంగానగర్‌లో భోలక్‌పూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధిచేశారు. కార్యక్రమానికి బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్‌రాం, సీనియర్ నాయకుడు సీకే.శంకర్‌రావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందగిరి నర్సింహ హాజరై అంబేడ్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు పరిమళ్‌కుమార్, చంద్రమోహన్, బైరు నిత్యానంద్, సత్యనారాయణ, కిషోర్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



రంగానగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్‌రాం, సీకే శంకర్‌రావు

ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులు పూర్తిచేయాలి

ముషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముషీరాబాద్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేజాగౌడ్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయనను కలిసి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం నత్తనడకన సాగుతున్నదన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అధ్వానంగా మారిన రోడ్లను, డ్రైనేజీ పైప్‌లైన్లను ఆధునికీకరించేందుకు నిధులు విడుదల చేయాలని తేజాగౌడ్ కోరారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తేజాగౌడ్

ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి కృషిచేయాలి



మాట్లాడుతున్న సామాజిక ప్రజాస్వామ్య జేఏసీ చైర్మన్ కోల జనార్దన్

బర్కత్‌పుర, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్‌లు కల్పించారని, గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం కోసం దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం చేయాలని సామాజిక ప్రజాస్వామ్య జేఏసీ చైర్మన్ కోల జనార్దన్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా విధించాలని డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలోని జేఏసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక, ప్రజాస్వామ్య మహిళా సమాఖ్య చైర్మన్‌గా గోగుల మండ స్వరూపను నియమించి నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పి.సుధాకర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నందగోపాల్, మీనగ గోపీ, ఉదయ్ నేత పాల్గొన్నారు.



క్రికెట్ కప్‌ను ఆవిష్కరిస్తున్న ఈశ్వరప్ప, రాచప్ప, దిలీప్‌పాటిల్ తదితరులు

23 నుంచి బస్వ క్రికెట్ ప్రీమియర్ లీగ్

రాంనగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి మే 21 తేదీ వరకు నగరంలోని అప్పా జెంక్షన్‌వద్ద ప్రివిలియన్ గ్రౌండ్‌లో బస్వప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని తమ కులానికి చెందిన యువకులకు రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవాధ్యక్షుడు వెన్న ఈశ్వరయప్ప, ప్రధాన కార్యదర్శి దిలీప్‌పాటిల్, కోశాధికారి రాచప్ప తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్‌కు చెందిన షీల్డులు, రూల్స్‌బుక్, జెర్సీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివకుమార్, రంజిత్, మహేష్, రాజశేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. బీజేపీ స్థాపన దినోత్సవంలో భాగంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు ఆదివారం డివిజన్‌లోని అరుంధతినగర్ బస్తీలో ఉన్న డా.బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలను కడిగి శుద్ధిచేశారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, నాయకులు శ్రీకాంత్, ఉమేష్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

రుషికేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ మంత్రి

రాంనగర్: ఇటీవల మృతి చెందిన టీపీసీసీ రాష్ట్ర నాయకుడు గజ్జెల రుషికేశ్వర్ కుటుంబ సభ్యులను ఏపీ మంత్రి నాదేండ్ల మనోహర్ రాంనగర్‌లోని అతని ఇంటికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రుషికేశ్వర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రుషికేశ్ కుటుంబ సభ్యులు గజ్జెల సూర్యనారాయణ, గజ్జెల దయానంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | అంజిరెడ్డి : 99859 21362